క్లుప్తంగా

సబ్ జైల్లో గుండె వైద్య శిబిరం



మాట్లాడుతున్న ఏడీజే కబర్ది

గుత్తి: పట్టణంలోని స్పెషల్ సబ్ జైల్లో బుధవారం జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు ఆధ్వర్యంలో అనంతపురం సవీరా ఆసుపత్రి వైద్యులు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు న్యాయమూర్తి, మండల న్యాయ సేవా సమితి చైర్మన్ కబర్ది శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలు, జైలు సిబ్బందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీఆర్ఏలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటీ సేవలు పునరుద్ధరించాలి

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ సేవలను పునరుద్ధరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం బుధవారం సీపీఎం మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలేదీక్షలు చేపట్టింది. కిడ్నీ రోగుల కోసం ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, ఆరోగ్యశ్రీ ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రజలకు వైద్యసేవలందించాలని, పట్టణ శివారు కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు డి.శ్రీనివాసులు, దాసరిసీనా, మారుతి, జగ్గిలిరమేష్, సి.రమేష్ పాల్గొన్నారు.

యువకుడి మృతి



బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న బలిజ సంఘం నాయకులు

గుత్తి రూరల్: మట్టి పెళ్లలు మీదపడి గాయపడిన యువకుడు బుధవారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. బసినేపల్లికి చెందిన నాగరంగయ్య(30) ఇటీవల ట్రాక్టర్‌లో మట్టి లోడ్ చేస్తుండగా మట్టి పెళ్లలు విరిగి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అనంతపురం తరలించగా అక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నాగరంగయ్య కుటుంబసభ్యులకు గుత్తి మండలం బలిజ సంఘం నాయకులు ఆర్థిక సాయం చేశారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి రూ.21 వేలను అందించారు. నాయకులు మారాకుల రమణ, శ్రీకరం గోవిందరాజులు, పీవీ.రమణ, పగడాల శ్రీనివాసులు, రామాంజనేయులు, మంజునాథ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తాడిపత్రి: తేరన్నపల్లి గ్రామానికి చెందిన గోనుగుంట్ల వెంకట కృష్ణయ్యకు సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరైంది. బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్వయంగా గ్రామానికి వెళ్లి గోనుగుంట్ల వెంకట కృష్ణయ్యకు రూ.3.75 లక్షల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా వెంకట కృష్ణయ్య సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: కల్లూరులో ఆలూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును బుధవారం ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, నాయకుడు ప్రతాప్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన నీరు తాగాలనే ఉద్దేశంతో ప్లాంటును ఏర్పాటు చేశామన్నారు.

విరుపాక్షేశ్వరుడి రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: దోనిముక్కల గ్రామంలో బుధవారం సాయంత్రం విరుపాక్షేశ్వరస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం వేకువజామునే ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శివపార్వతులను రథంలో కొలువుదీర్చి గ్రామస్తులు శివనామస్మరణల మధ్య స్వామి రథాన్ని లాగారు.

జగనన్న పాలనలో రోజూ పండగే





మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పైలా, కార్యక్రమానికి హాజరైన మహిళలు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు రోజూ పండుగేనని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం బుక్కరాయసముద్రంలో ఆసరా వైఎస్సార్ ఆసరా ముగింపు ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట భారీ బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా సీఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి జగన్ అన్న పెద్దపీట వేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 66 శాతం సీట్లు కేటాయించారన్నారు. ప్రతి మహిళను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీకేఎస్‌లో 1,402 సంఘాల్లో 14,455 మంది సభ్యులకు రూ.9.42 కోట్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలో జగనన్న ప్రభుత్వం రూ.179 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

అభివృద్ధి ఓర్వలేకనే విమర్శలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు నోటి కొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారన్నారని జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ హామిలన్నీ నెరవేర్చుతున్నారన్నారు. చంద్రబాబు ప్రజలకు 600 హామీలను ఇచ్చిన మానిఫెస్టోను కనిపించకుండా చేశారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు ఇచ్చేవారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆరోపించారు. సీఎం వైస్ జగన్‌పై వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు కుట్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, నియోజకవర్గ యువనేత ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గువ్వల వెంకటరెడ్డి, సర్పంచ్ పార్వతి, సీనియర్ నేత ఆలూరు రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, బలపనూరు అశోక్‌కుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, వైస్ ఎంపీపీలు జయలక్ష్మి, రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని 17 వార్డులోని ఎస్సీ కాలనీ, రాగితోట సి పాలెం ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నవరత్న పథకాల ద్వారా అన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చారన్నారు. అనంతరం ఆయన కాలనీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వలంటీర్ సురేంద్ర క్లస్టర్‌లో డ్రైనేజీ తరచూ పొంగి పొర్లుతోందని ఎమ్మెల్యే దృష్టికి కొందరు మహిళలు సమస్యను తీసుకెళ్లారు. కాలనీలో ఉన్న పెద్ద చెట్టుతో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సునీత అనే మహిళ తనకు ఇంటి స్థలం మంజూరు చేయించాలని కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే. సచివాలయ సిబ్బందికి సూచించారు. అధికారులు, సిబ్బంది తరచూ ఆయా వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. వలంటీర్లు ఎప్పటికప్పుడు వారి పరిధిలోని క్లస్టర్లలో ప్రతి కుటుంబాన్ని సందర్శిస్తూ, ప్రభుత్వం నుంచి అందుతున్న, అందనున్న అన్ని రకాల సేవలను తెలియజేయాలన్నారు. ప్రజల సేవ కోసం మీరంతా ఉన్నారని, మీపై నమ్మకం ఉంచి, మీ ద్వారా ఎన్నో పథకాలను అర్హులైన పేద ప్రజలకు అందేలా చూస్తున్న ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే సచివాలయ సిబ్బంది, వలంటీర్లుకు సూచించారు. మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాల్మీకి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, కౌన్సిలర్ రంగనాథ రెడ్డి, వంగనూరు సూర్యనారాయణరెడ్డి, వలంటీర్లు, వార్డు నాయకులు దూళ్ల రఘు, బాల కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కల్లూరులో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, పైలా

తాడిపత్రి: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టనున్నామని ఆయన తెలిపారు.. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, మండల ఇన్‌చార్జ్‌లు, జోనల్ కో ఆర్డినేటర్లు తదితరులు చేపట్టనున్న ఈ కార్యక్రమం దాదాపు 14 రోజుల పాటు కొనసాగనుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అని రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రిని దీవిస్తున్న వేళ ఇంకా ప్రజల జీవితాల్లో మరెన్నో మార్పులు తీసుకు కొచ్చి వారి భవిష్యత్తుకు జగనన్నే సరైన వ్యక్తి అని ధైర్యం కలిగించడమమే కార్యక్రమ ఉద్దేశమన్నారు.

జగనన్న పాలనను వివరించండి

గుంతకల్లుటౌన్: దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరిగిన మేలును ఇంటింటా వివరించాలని వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల సచివాలయాల కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఎండీఆర్.ఖలీల్, గోవింద్‌నాయక్ కోరారు. జగనన్న సుపరిపాలనను గడపగడపకూ తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో పార్టీ గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు ప్రజలతో మమేకం కావాల్సి ఉందన్నారు. అనంతరం ఆయా కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పార్టీ అధిష్టానం పంపిన మెటీరియల్‌ను కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లకు అందజేశారు.

7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

యల్లనూరు: రానున్న ఎన్నికల్లో మండలంలో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజారిటీ సాధించడమే లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బొప్పేపల్లి, బుక్కాపురం, తిమ్మంపల్లి, చింతకాయమంద,గొడ్డుమర్రి, దంతలపల్లి, కల్లూరు సచివాలయాల్లో వలంటీర్లు, గృహసారథులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ ఈ నెల 7 నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్...జగనన్నే మా భవిష్యత్తు ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలన్నారు. అందరూ సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీ పటిష్టతను పెంచాలని కోరారు. గృహసారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగాదేవి, సర్పంచులు రామాంజులరెడ్డి, నాగ మహేశ్వరరెడ్డి, సాయి, నాగరాజు, నాగేంద్ర, నాయకులు బాలవెంకటరెడ్డి, పెద్దిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పురుషోత్తంనాయుడు, రామాంజులరెడ్డి, సుబ్బిరెడ్డి, సూరి, ప్రతాప్‌రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంటికీ వివరించేలా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం అనే పోస్టర్లును ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం తప్పకుండా చేపడుతోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నే భవిష్యత్తు- జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. ఈ నెల 7 నుంచి 14 వరకు చేపట్టే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఆలూరి రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సర్పంచ్ పార్వతి, మండల కన్వీనర్ అంకే నరేష్, మిద్దె కుళ్లాయప్ప, బలపనూరు అశోక్‌కుమార్, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, ముత్యాలశీన, నందినేని మల్లికార్జున, కొండమ్మ, పురుషోత్తం, కొండన్న, సాకే లక్ష్మీనారాయణ, రంగనాథ్, నాగరాజు పాల్గొన్నారు.

పామిడి: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సమన్వయంతో పనిచేయాలని పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయ సభాభవనంలో ఆయన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



స్వామికి కల్యాణం చేస్తున్న దృశ్యం

యల్లనూరు : మండల కేంద్రంలోని కోటవీధి రామాలయంలో బుధవారం సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతరాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. కూరగాయల హరికృష్ణ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు: రావులుడికి గ్రామంలో చెన్నమ్మతిరునాల ముగింపు సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో రాతిదూలం లాగుడు పోటీలు పోటాపోటీగా సాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. పీఆర్‌పల్లి శివకోటి, రాకెట్ల భీమలింగప్ప పెంచలపాడు కు చెందిన ప్రథమ స్థానంలో నిలిచాయి. మేడిమాకులపల్లికి చెందిన తోట తిరుపాల్‌రెడ్డి ఎద్దులు ద్వితీయ, కడప జిల్లా చిన్నకోమెర్ల కు చెందిన కేయస్ జయరామిరెడ్డి ఎద్దులు తృతీయ, గుత్తి మండలం ఊబిచెర్లకు చెందిన పుల్లం గోవింద్ ఎద్దులు నాలుగు, రాయదుర్గం కృష్ణమూర్తి, గార్లదిన్నె రామాంజినేయులు ఎద్దులు ఐదో స్థానం, పెద్దపప్పూరు మండలం లింగుట్ల ప్రసాద్‌నాయుడు ఎద్దులు ఆరోస్థానంలో నిలిచాయి. ఎద్దుల యజమానులకు వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు అందించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, సజ్జలదిన్నె రాజు, భీమునిపల్లి రామచంద్రారెడ్డి, రావులుడికి సర్పంచ్ రంగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీరంగారెడ్డి, మద్దిలేటి, సి.సూర్యనారాయణరెడ్డి, బాలిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, రామ్మోహన్, యాంకర్ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నేత గురుప్రసాద్ గన్నెవారిపల్లి కాలనీలోని రెహమానియా ఉమ్రె ఫారూక్ మసీద్‌లో బుధవారం సాయంత్రం ముస్లింకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నేత హీరాపురం ఫయాజ్‌బాషా ముస్లింలకు ఆహార పదార్థాలను వడ్డించారు. నాయకులు రంగనాథ్‌రెడ్డి, రామశేఖర్ ు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

యాడికి: కోనుప్పలపాడు గ్రామంలో ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కంబగిరిరాముడు భార్య లక్ష్మీదేవి(29) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈనేపథ్యంలో నొప్పితాళలేక పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆమెను 108లో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందింది. ఈమెకు భర్తతోపాటు ముగ్గురు సంతానం.

ఘనంగా ప్రబోధానంద జయంతి



ప్రత్యేక అలంకరణలో ప్రబోధానంద సమాధి

తాడిపత్రి అర్బన్: త్రైత సిద్ధాంత సృష్టికర్త ఆచార్య ప్రబోధానంద జయంతి వేడుకలు బుధవారం చిన్నపొలమడలోని శ్రీకృష్ణమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రబోధానంద స్వామి సమాధిని రకరకాల ప్రత్యేక పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రబోధానంద రచించిన గ్రంథాల్లోని ప్రవచనాలను చదివి వినిపించారు. పలు రాష్ట్రాల నుంచి స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

అర్చకులకు వంశపారంపర్య హక్కు పత్రాల అందజేత

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న అర్చకులకు బుధవారం ఆలయ ఏఈఓ ధనుంజయ వంశపారంపర్య హక్కు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా అర్చకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్



డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రామాంజినేయులు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుధవారం ఆయన జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. దేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ జగ్జీవన్‌రామ్ అన్నారు. 1936లో బిహార్ శాసనసభకు ఎమ్మెల్యేగా ఎన్నికై 28 ఏళ్ల వయసులో జగ్జీవన్‌రామ్ తన రాజకీయ జీవితం ప్రారంభించారన్నారు. 33 ఏళ్లకే కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా డాక్టర్‌గా బాబూ జగ్జీవన్‌రామ్ తీసుకున్న ఆసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

గుంతకల్లు టౌన్: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు పాటుపడతామని వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల రామాంజినేయులు పేర్కొన్నారు. బుధవారం అంబేడ్కర్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి రామాంజినేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. కాలనీనాయకులు చెరువు నాగరాజు, నవీన్, ఆనంద్, కేశవ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఆర్అండ్‌బీ సర్కిల్‌లో గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి యూటీఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. యూటీఎఫ్ నాయకులు రాఘవ, శంకరయ్య, రాజ్‌కుమార్, ఎల్లన్న, చిన్నరంగన్న, రమేష్, వెంకటేష్, రామాంజినేయులు పాల్గొన్నారు. సుభాష్‌చంద్రబోస్ మున్సిపల్ స్కూల్‌లో కౌన్సిలర్ సుధాకర్ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

గుత్తి: పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు దళిత సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్ ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి రామదాసు, కేవీపీఎస్ మండలాధ్యక్షుడు మల్లికార్జున, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీధర్ గౌడ్, నాగరాజు, మాల సంఘం నాయకులు గోవిందు , బీఎస్పీ రామాంజనేయులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: పట్టణంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మహబూబ్ బాషా, డీటీ శ్రీలత, ఎంపీడీఓ చిటా శ్రీనివాసులు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీఆర్ఓ అబూబకర్, వీఆర్ఏలు సుధాకర్, జగదీష్, నారాయణస్వామి, చిరంజీవి పాల్గొన్నారు.

యాడికి: స్థానిక చెన్నకేశవ స్వామి దేవాలయం ఆవరణలో బుధవారం మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లయ్య, నరసింహ, సూర్యుడు, శ్రీరాములు, కంబగిరి రాముడు, కుళ్లాయప్ప, ఆది, రామాంజనేయులు, బాలు తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పామిడిలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, నాయకులు, రాజు, చిన్నరాజు, బలరాముడు, వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలో బుధవారం ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, నాయకులు రామాంజనేయులు, భార్గవ పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

గుంతకల్లు రూరల్: పులగుట్టపల్లి శివారుల్లో నాటుసారా తరలిస్తున్న పులగుట్టపల్లి చిన్నతండాకు చెందిన రామాంజనేయులు నాయక్, లలితాబాయిని బుధవారం అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ మహేష్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా 72 లీటర్ల నాటుసారా, ఆటో స్వాధీనం చేసుకున్నామన్నారు. కర్ణాటక మద్యం కేసులో పరారీలో ఉన్న చిన్న అనే వ్యక్తిని జీ.కొట్టాల వద్ద అరెస్ట్ చేశామన్నారు.

8 నుంచి వైవీఆర్ క్రికెట్ టోర్నీ

గుంతకల్లు రూరల్: నక్కనదొడ్డి గ్రామంలో జిల్లా స్థాయి వైవీఆర్ క్రికెట్ టోర్నీ ఈనెల 8 నుంచి ప్రారంభించనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ హరీష్, శేఖర్, సంపత్ తెలియజేశారు. టోర్నీ విజేతలకు రూ.50 వేలు, రన్నర్స్‌కు రూ.25 వేలు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు 9949575415, 9618812931 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడిపత్రి డివిజన్
9912220722, 9010223701
9912220732, 9010588846